ప్రకాశం జిల్లా తేది:08.03.2025

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మార్కాపురం విచ్చేసిన సందర్భంగా మార్కాపురం - తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలి పాడ్ వద్ద పుష్పాలు అందజేసి సాదర స్వాగతం పలికిన గౌరవ రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారు, గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు.

మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రతకై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్ ను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆవిష్కరించారు. పలు అధునాతన భద్రతా ఫీచర్లను ఈ "శక్తి" యాప్ కు జోడించడం జరిగింది.

మహిళలకు ఆపద కాలంలో అత్యవసరం సహాయం అందించే "శక్తి" యాప్

ఒన్ టచ్ SOS బటన్- వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. * Shake Trigger/Hand Gesture SoS- యాప్ ఓపెన్ చేయకుండానే SOS అలర్ట్ పంపించవచ్చు. * లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లోకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది తద్వారా పోలీసు అధికారుల తక్షణ స్పందన
కీ ఫ్యూచర్స్: ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్... లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ "శక్తి" యాప్ లో పొందుపరచడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ గారు, గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ గారు, APSP బెటాలియం ఐ.జి శ్రీమతి బి.రాజ కుమారి మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు, ఇతర అధికారులు, ప్రజానిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు నడుమ విజయవంతంగా ముగిసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు

గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతం చేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ గారు

అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకలకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పాల్గొని తిరిగి బయలుదేరారు. జిల్లా ఎస్పీ గారు పోలీస్ కంట్రోల్ రూమ్, డ్రోన్ మరియు సిసి కెమెరాలతో పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి గారి పర్యటన ఖరారైన దగ్గర నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించడమైనదని ఎస్పీ గారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో డీ-బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్త్ విజయవంతంగా పూర్తి చేసినందుకు సభా వేదిక, రూట్ మరియు ట్రాఫిక్, బందోబస్తు అధికారులను మరియు మహిళా సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు. ఒక పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విధులు నిర్వర్తిస్తే, విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరి సమిష్టి కృషి కీలకమన్నారు. పోలీస్ శాఖతోపాటు ఇతర శాఖల సమన్వయంతో గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. బందోబస్తు విధులు చక్కగా విధులు నిర్వహించిన అధికారులకు మరియు సిబ్బందికి రివార్డ్స్ ప్రకటించారు.

గౌరవ రాష్ట్ర డిజిపి గారు ఆర్మ్డ్ గార్డ్ ఆర్ఎస్సై మస్తాన్ వల్లి మరియు పదిమంది సిబ్బందికి క్యాష్ రివార్డ్ ప్రకటించారు.

జిల్లా ఎస్పీ గారు వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, గుంటూరు అడిషనల్ ఎస్పీ  సుప్రజ, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.












Greatest
Women Warriors
of India
POLICE
Launch Of SHAKTHI TEAMS
SHAKTHI
మహిళలకు చేరువగా...
Markapuram
08 March 2025


WOMEN HEL
మహిళా సహాయ కేంద్రం
ESTABLISHED FOR SAFETY OF WOMEN AND CHILDREN
For all crimes against Women and Children
Friendly, Approachable Protect Privacy, Treat with Dignity
Proactive and Collaborative Policing with community
Referral to medical,legal,
POLICE
SSG
WOMEN HELP DESK
MAN PACK
SERVEILLANCE DRONES
RECEPTION


SELF DEFENSE TECHNIQUES
SHAKTHI
POLICE
181
HARISH